

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,10 మే 2025

8 పేజీలు


### నిరుపేదల సొంతింటి కల సాకారానికి అధికారులు

# పురోగతిని సాధించాలి

**- కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అందరికీ ఇండ్లు అనే ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా నిరుపేదల కలల సౌధం సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయిలో గృహ నిర్మాణాల పురోగతిపై గృహనిర్మాణసంస్థ ఇంజనీర్లతోసమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన గృహాలలో 61 శాతం మాత్రమే పురోగతి సాధిం చారని మరో రెండువారాలలో నిర్మాణం తుది దశకు చేరుకుని లింటల్‌రూపు స్థాయిలలో ఉన్న గృహాలను పూర్తి చేసి 80% పురోగతి సాధించాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,అర్బన్ ద్వారా అందరికీ గృహ నిర్మాణాలను అమలు చేస్తోందని తద్వారా పట్టణ ప్రాంతాల మురికి వాడల నివాసి తులు, దారిద్య రేఖకు దిగువన ఉన్నఆర్థికంగా వెనుకబడిన పేదలకు గూడును ఏర్పాటు చేయడంలో ఇంజనీర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. లబ్ధిదారులను చైతన్య పరుస్తూ మధ్యలో నిలిచిపోయినగృహాలను ప్రభుత్వం ప్రకటించిన అదనపు సాయంతో పూర్తిచేసి లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు. వ్యక్తిగత గృహ నిర్మాణాలను వేగవంతం చేస్తూ నిరుపేదలకు సొంత గూడును సమకూర్చాలన్నారు. పేదరిక నిర్మూలన సాధనంగా ప్రభుత్వం దృష్టి సారించిన ప్రధాన అంశంగా గృహనిర్మాణంఉందన్నారు. గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమంలో ఈ అంతరాలను పరిష్కరించడానికి అందరికీ గృహనిర్మాణం కల్పించాలనే ప్రభుత్వ నిబద్ధతను దృష్టిలో ఉంచుకుని, కచ్చా మరియు శిథిలావస్థలో నివసిస్తున్న కుటుంబాలకు ప్రాథమిక సౌకర్యాలతో కూడిన పక్కా ఇంటిని గ్రామీణ్ ద్వారా అందించడం జరుగుతోందన్నారు. మన ఇల్లు మన గౌరవం (అందరికీ గృహ నిర్మాణం) పథకం నిరుపేదలకు సబ్సిడీతో గృహాలను అందించడానికి,ప్రతి పౌరుడికి సరైనఇల్లు అందుబాటులో ఉండేలా చూసుకోవడం, నిరాశ్రయులను తగ్గించడానికి ఉద్దేశింపబడిందన్నారు. ఇంజనీర్లు పనితీరు మెరుగుపరుచుకుని ఆశించినపురోగతిని సాధించాలన్నారు. సిబ్బంది కొరత ఉంటే సచివాలయ ఇంజనీర్లను నియమించుకోవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వులుఇచ్చిందని ఆమేరకు ఇంజనీర్లను నియమిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద, ఆర్థికంగా బలహీన వర్గాల వారికి తక్కువ ధరలో గృహాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి ఎంవీ నరసింహారావు, ఈఈలు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.



### ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే

# ప్రజా దర్బార్

**- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** ప్రజలసమస్యల పరిష్కారమే 'ప్రజాదర్బార్' ముఖ్య ఉద్దేశమని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే శిరీషదేవి తెలిపారు. శుక్రవారం దేవీపట్నం (ఇందుకూరుపేట) మండల ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు, గృహ నిర్మాణాలు, కరెంటు, ముఖ్యంగా పోలవరం ఆర్అండ్ఆర్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధిక సంఖ్యలో అర్జీలు అందజేయగా ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.అలాగే పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలుతెలియజేసిన పునరావాసం సమస్యలు తెలుగుదేశం పార్టీ జాతీయ

- తరువాయి 2లో..

### ప్రజల సమస్యల పరిష్కారమే

# ప్రజాదర్బార్ లక్ష్యం

-ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే నెహ్రూఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం చక్కని వేదిక ఏర్పాటుచేశారని అన్నారు. పలు సమస్యలపై వచ్చిన ప్రజలకు వాటికి

- తరువాయి 2లో..

### 'చేరువ'తో సత్సంబంధాలు

# మెరుగుపరిచే దిశగా కొత్త అడుగు

- సి.సి.కెమేరాలు, కొత్త ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రణాళికలు
- ఫేక్ కాల్స్‌పట్ల అప్రమత్తంగా వుండాలి
- జిల్లా ఎస్పీ బిందుమాదవ్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజలతో పోలీసులకు సంబంధాలు బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పోలీసుల సేవలు పనితీరుపై తెలుసుకోవడం కోసం ఈ'చేరువ' అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బిందుమాదవ్ తెలిపారు. ఈకార్యక్రమం ప్రజల భద్రతతోపాటు పోలీసుల సేవా దృక్పథాన్ని మెరుగుపర్చడం, పోలీస్ మరియు ప్రజల మధ్య దూరాన్ని తగ్గించడమే లక్ష్యంగా సాగింది.'చేరువ' కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయం సమావేశం మందిరంలో ది గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్,కాకినాడమరియు వివిధవ్యాపార, వర్తక సంఘాల అసోసియేషన్ సభ్యులతో జరిగింది. ఈసమావేశంలో వారికిఉన్న ఇబ్బందులను, సూచనలను తెలియజేశారు. ట్రాఫిక్ సమస్యలు, ఫేక్ కాల్స్, యూట్యూబ్ బెదిరింపులు, ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్ దొంగతనాలు, నకిలీ వ్యాపారాలపై వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివిధ అసోసియేషన్ల సభ్యులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. షాపులు, హొటల్స్ మరియు మాల్స్ పని సమయాలు, సండే మార్కెట్ వంటి అంశాలపై పలు సూచనలు చేశారు.సభ్యులు తెలిపిన సమస్యలకు జిల్లా ఎస్పీ పరిష్కార మార్గాలు తెలుపుతూ మాట్లాడారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో భాగంగా, ఎగుమతి, దిగుమతి సమయాలను ప్రజలకి అసౌకర్యం కలగకుండా చూసేలా సూచనలు చేశారు.కాకినాడ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి 24కొత్త ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధమైందని

- తరువాయి 2లో..

# ఆపరేషన్ సింధూర్ అభినందనీయం

– అసువులు బాసిన మురళీనాయక్‌కు ఘన నివాళి : ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : భారత జవాన్లకు భారతీయులందరూ అండగా ఉండాలని, పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిని సమర్థవంతంగా ఎదుర్కొన్న భారత జవాన్లు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. సత్య సాయి జిల్లా కల్లి తండాకు చెందిన యవ జవాన్ మురళీ నాయక్ వీర మరణాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదనీ, ఆపరేషన్ సిందూర్‌లో శత్రు మూకలతో పోరాడి జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో వీర మరణం పొందిన మురళీ నాయక్‌త్యాగం భారతదేశానికి గర్వకారణం అన్నారు. దేశ రక్షణ కోసం అసువులు బాసిన ఈ అమర జవాన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. వీరి తల్లిదండ్రులు జ్యోతి బాయి,శ్రీరామ్ నాయక్ ఇతర కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి త్యాగం వర్ణించలేనిది, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి అండగా ఉంటుందనీ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

## నర్సింగ్ సేవల మాతృమూర్తి ఫ్లోరెన్స్ నైటింగేల్



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : నర్సింగ్ సేవల మాతృమూర్తి ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని స్థానిక తాడేపల్లిగూడెం గాంధీ బొమ్మ సెంటర్ లోని జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత దత్తు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ యువ నాయకుడు బొలిశెట్టి రాజేష్ ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహానికి పూలమాలలు వేసి కొవ్వొత్తు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నర్సులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్సులకు శాలువాలు కప్పి సన్మానం చేసి,జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ ఓపిక, సహనం, ఓదార్పుకు ప్రతీక నర్సింగ్ వృత్తి అన్నారు. ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలిగా ప్రపంచవ్యాప్తంగా లేడీ విత్ ది లాంప్ గా గౌరవిస్తూ పిలుచు కునే లారెన్స్ నైటింగేల్ ఆధునిక నర్సింగ్ పునాది తత్వవేత్తగా ఘనత పొంది, ఆమె పేరు ఆ వృత్తికి పర్యాయపదంగా మారిందనీ రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో దత్తు భరత్,దత్తు లక్ష్మణ్, సువర్ణ, ఆశ,బీసీ నాయకులు నీలపాల దినేష్ యాదవ్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల వికాసంపై అవగాహన



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:మండలంలోని దొరసాని పాడు గ్రామంలో శుక్రవారం కిశోర బాలికల వికాసంపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్ అధ్యక్షతన విద్యార్థినులకు గ్రామంలోని యువతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మీ రాజ్యం మాట్లాడుతూ కిశోర బాలికల వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందేలా అందరూ సమిష్టిగా కషి చేయాలని పిలుపుని చ్చారు.ఇందులో వ్యక్తిగత ఆరోగ్యం, రక్త హీనత, మహిళా అక్రమ రవాణా,లింగవివక్ష, బాల్య వివాహాలు నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను వారువివరిం చారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను అంగన్వాడీ వర్కర్లు తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి, ఎఎన్ఎం'అంగన్‌వాడీలు ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి





– ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు,మేజర్‌న్యూస్: శ్రీ వేంకటేశ్వర స్వామివారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. గోవింద నామస్మరణతో స్థానికఆర్ఆర్‌పేట ప్రాంతంమారుమ్రోగింది.శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో 36వార్షిక నవాహ్నిక బ్రహ్మోత్సవ సహిత చతుర్వేద హవన ప్రయుక్త విమాన సుదర్శన కలశ ప్రతిష్ఠోత్సవం, మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 3వ తేదీ నుండి ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి.

దీనిలో భాగంగా శుక్రవారం విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, చతుఃస్థానార్చన తదితర వైదిక క్రతువులను వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం ఆలయ విమాన సుదర్శన శిఖర ప్రతిష్ఠా కార్యక్రమం ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, నగర ప్రముఖులు పాలడుగు రాజేంద్ర ప్రసాద్,రమాదేవి దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు.తొలుతవారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ 36 సంవత్సరాలకుఒకసారి జరిగే ఆలయ విమాన సుదర్శన శిఖర ప్రతిష్ఠ, కుంభాభిషేక కార్యక్రమాల్లో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు.

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, జ్యోతి దంపతులు, మాజీ ఛైర్మన్ కొంపల్లి తాయారు, మాజీ ధర్మకర్త ఈతకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్

మొదటిపేజీ తరువాయి

ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే శిరీష దేవి అన్నారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది విధి నిర్వహణతో అలసత్వం వస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, వారిపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్, దేవీపట్నం మండల ప్రజలు, తెలుగుదేశం, బిజెపి,జనసేన పార్టీల అధ్యక్షులు, గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంట్,రాష్ట్రస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

సంబంధించిన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌కొత్తవెంకటేశ్వరరావు (కొండబాబు),ఆళ్ల రవి కిషోర్, మండపాక అప్పన్న దొర,పడాల బాలాజీ, పోలిన సత్యనారాయణ, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## 'చేరువ'తో సత్సంబంధాలు మెరుగుపరిచే దిశగా కొత్త అడుగు

మొదటిపేజీ తరువాయి

ఎస్పీ పేర్కొన్నారు. షాపుల వద్ద సి.సి.టి.వి. కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, కొన్ని కెమెరాలు రోడ్ ను కవర్ చేసేలా ఏర్పాటు చేయాలని సూచించారు. సెల్‌ఫోన్ దొంగతనాలకు చాట్ బాట్ సెల్ నెంబర్ 94906 17852 వాట్సప్ ద్వారా కంప్లైంట్ చేయాలని తెలిపారు. టూరిస్టులకు సౌలభ్యం కలిగేలా హోటల్స్, మాల్స్ తెరిచి ఉంచే సమయాన్ని రాత్రి 11 గంటల వరకు పొడిగించాలన్న విజ్ఞప్తిని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు. సైబర్ మోసాలపై జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. డిజిటల్ అరెస్టు అనే పదానికి మోసపోవద్దు, సోషల్ మీడియా ఆధారంగా లక్ష్యంగా చేసే మోసాలు, ఫేక్ వీడియో కాల్స్, డ్రగ్స్ పార్సెల్, కస్టమ్స్ మోసాలు వాటితో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడం వాయిదా వేస్తే డబ్బులు తిరిగి రావడం కష్టమని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే ఆలస్యం చేయకుండా 1930 (నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్)కు కాల్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పరిపాలన భాస్కరరావు, అదనపు ఎస్పీ ఆర్ ఎస్ శ్రీనివాసరావు, ఛాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పెద్ది రత్నాజీ, గ్రంధి బాబ్జి, వివిధ వ్యాపార వర్తక సంఘాల అసోసియేషన్ సభ్యులు శిఖాకొలపు సాయిరామ్, బదిరెడ్డి వెంకన్న, దాసరి సాయికృష్ణ, వై.వెంకటేష్ రాజా, చార్మినార్ వర్మ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## వార్డులో సమస్యలు సచివాలయ సెక్రటరీలే పరిష్కరించాలి : కమిషనర్

నర్సాపురం,మేజర్‌న్యూస్: పట్టణంలోని వార్డుల నుండి వస్తున్న సమస్యలు సంబంధిత సచివాలయాల సెక్రటరీలు పరిష్క రించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య అన్నారు. శుక్రవారం సచివాలయాల సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో 15 సచివాలయాలు ఉన్నాయని ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజల స్థానిక సమస్యలు అక్కడే పరిష్కారం అవ్వాలని వార్డు సచివాలయంలో ప్రతి రోజు తప్పని సరిగా వారికి కేటాయించిన వర్కింగ్ చార్ట్ ప్రకారం విధులు చేపట్టాలని ఆదేశించారు.

వార్డ్ సచివాలయం లాగిన్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులు దరఖాస్తులు నిర్దేశిత గడువులోగా పరిష్కారం కావల్సిందేనని లేకుంటే సంబంధిత సెక్రటరి లదే భాధ్యత అని అన్నారు. ప్రతి సెక్రటరి విధులకు సక్రమంగా హాజరు అవ్వడం నిర్దేశిత సమయం విధుల్లో ఉండాలన్నారు.

అడ్మిన్ సెక్రటరీలు సక్రమంగా పని చేయాలన్నారు. పట్టణంలో వార్డు ప్రజలు ఉపయోగపడే సర్వేలు త్వరగా చేయాలి అన్నారు. సచివాలయ సిబ్బంది తమ పరిధిలో పారిశుధ్య పనులు కూడా తనిఖీ చేయాలనీ ప్రజలు తడి, పొడి చెత్త విభజన చేసి ఇవ్వడం కార్మికులు నూరు శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ జరగాలి అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో 20న మున్సిపల్ కార్మికులు పనులు నిలుపుదల

**– మున్సిపల్ పారిశుధ్య కార్మికుల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని దేశవ్యాప్తంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ పాల్గొనేందుకు శుక్రవారం ఉదయం కాకినాడలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృధ్వి చరణ్‌కి ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎఐటియుసి అనుబంధ సంఘం కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందచేయడమైనది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను (ఆప్కాస్ వర్కర్స్) పర్మినెంట్ చేయకుండా రిటైర్మెంట్ పేరుతో వారిని విధుల నుండి తొలగించారని, కనీసం ముందస్తు సమాచారంగా ఏ విధమైన నోటీసులు ఇవ్వకుండా విధుల నుండి తొలగిస్తున్నారని ఆయనఆవేదన వ్యక్తం చేసారు. 60 సంవత్సరాల వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపజేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని, వారసత్వ హక్కుగా కుటుంబీకులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. కాకినాడ స్పెషల్ శానిటేషన్, టాయిలెట్ వర్కర్స్‌కు సుమారు ఐదు నెలలుగా జీతాలు చెల్లించలేదని, కార్మికులకు జీతాలు సకాలంలో మంజూరు కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అప్పులు ఊబిలో కరుకుపోతున్నారని, ప్రభుత్వం వెంటనే వారికి బకాయి జీతాలు చెల్లించాలని, మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పనులు నిలుపుదల చేసి సమ్మెలో పాల్గొంటామని ఆయన అన్నారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాకినాడ స్పెషల్ శానిటేషన్, టాయిలెట్ కార్మికులకు జీతాలు పెండింగ్లో లేకుండా ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు చెల్లించాలని, బిల్లులు మంజూరు చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతూ విధులు నిర్వహిస్తున్నారని వారికి నెల జీతాలు పూర్తిస్థాయిలో బిల్లులు చేయకుండా నాగాలతో బిల్లులు చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, పెండింగ్ బిల్లులు మంజూరు కోసం ఆఫీసు కార్యాల చుట్టూ ప్రదర్శన చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధిగా పనులు నిర్వహించకపోతే వారిపై యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, సింగంపల్లి రమణ, జనపల్లి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజాదర్బార్‌ను రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. నేటి ప్రజాదర్బార్ కార్యక్రమంలో 230 అర్జీలు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా వినతులు, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా సంబంధిత శాఖల అధికారులకు అర్జీలను అందజేస్తున్నట్లు చెప్పారు. రావులపాలెంకు చెందిన ఒక మహిళ సమస్యను ఎమ్మెల్యే సత్యానందరావుకు విన్నవించుకోగా హుటాహుటిన పంచాయితీ కార్యదర్శిని పిలిపించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాదర్బార్‌లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.



# "టిడిపి" సభ్యత్వంతో బాధిత కుటుంబానికి అండ

**– రూ.5లక్షల చెక్కును అందించిన "పిల్లి" దంపతులు**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కార్యకర్తలను పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించుకోవడం తప్ప వారి మంచి చెడుల గురించి రాజకీయ పార్టీలు గానీ, ఆయా పార్టీల అధినేతలుగానీ పట్టించుకున్న సందర్భాలు అరుదని, అటువంటిది దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనని కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు పేర్కొన్నారు. తూరంగి, పగడాలపేట గ్రామానికి చెందిన మల్లాడి రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు వలసపాకలలోని తమ నివాసం వద్ద "పిల్లి" దంపతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు మెచ్చి నారా లోకేష్ సారథ్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోటి మందికి పైగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేవలం రూ.100తో సభ్యత్వాన్ని పొందారన్నారు. ఒకేసారి కోటి మందికి బీమా క్లెయిమ్ చేసిన ఘనత జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ దన్నారు. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎల్లప్పుడూ పెద్ద పీట వేస్తుందని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విద్యా, వైద్యం, ఉపాధి తదితర సంస్కరణలు చేపడుతున్నారని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలనే బాధిత కుటుంబానికి పార్టీ అండగా నిలబడిందని అన్నారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మిరపల ప్రకాష్, తెలుగుదేశం పార్టీ నాయకులు గరికిన పెద్దరాజు, జాన్ ప్రసాద్, మోసా రమేష్, బాబ్జీ, చక్కా సత్తిబాబు, ప్రసాద్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 3వ రోజుకు చేరుకున్న ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమ్మె



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు చేపట్టిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె శుక్రవారానికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఔట్ సోర్సింగ్ నాయకులు మాట్లాడుతూ పెద్దాపురం పురపాలక సంఘం ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ కార్మికులందరూ సమ్మెకు వెళ్లుచున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకాడ భాస్కరరావు, సుంకర నాగేశ్వరరావు, సుంకర సత్తిరాజు, నామ సూర్యప్రకాశరావు, పూల ప్రశాంత్, మహపాతిన పాపారావు, కోనాల వెంకటరమణ, ఒంటిమి సోనియా, అయ్యప్ప స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## క్రొత్త రేషన్ కార్డులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

**– తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో రైస్ కార్డుల నమోదుతో పాటు రైస్ కార్డులకు సబంధించి సేవలను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, కావున అర్హులైన లబ్దిదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవలసినదిగా తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ నూతన రైస్ కార్డుల కొరకు ఇప్పటివరకు అందిన ధరఖాస్తులను, కొత్తగా పెట్టుకున్న ధరఖాస్తులను సచివాలయాల సేవా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా నమోదు చేసేందుకు పట్టణ, గ్రామ, సచివాలయాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే నూతన రైస్ కార్డులు నమోదుతో పాటు రైస్‌కార్డుల విభజన, రైస్ కార్డులలో సభ్యులు చేర్చడం, సభ్యులు తొలగింపు, రైస్ కార్డ్ సరెండర్ చేయడం, కార్డులో చిరునామా మార్పు, తప్పుగా నమోదైన రైస్ కార్డు, ఆధార్ సీడింగ్ సవరణల సేవల కొరకు కూడా ప్రజలు సచివాలయాలు సంప్రదించి, సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## జర్నలిస్టులపై దాడులను ఖండిస్తున్నాం

**– పిఠాపురం జర్నలిస్ట్ సంఘ సభ్యులు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జర్నలిస్టులపై దాడులను ఖండిస్తున్నామని పిఠాపురం జర్నలిస్ట్ సంఘ సభ్యులు అన్నారు. సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా పిఠాపురం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని, జర్నలిస్టులపై దాడులు నశించాలని, ప్రశ్నించే జర్నలిస్టులపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. తాసిల్దార్ కార్యాలయ అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జర్నలిస్టు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద శిబిరాలపై త్రివిధ దళాల మెరుపు దాడి అమోఘం

- మావోయిస్టుల సమస్యను రాజకీయ అంశంగా గుర్తించండి
- వెంటనే చర్చలకు పిలవండి
- మరోసారి రాజధానికి కేంద్రం మొండి చెయ్యి
- ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ డిమాండ్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** మే 7వ తేదీ అర్ధరాత్రి త్రివిధ దళాల ఆధ్వర్యంలో భారత సైనికులు పాక్ ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ నిర్వహించి సుమారు 100 మంది ఉగ్రవాదుల్ని అంతం చేయడాన్ని సిపిఐ అభినందిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 22వ తేదీన 26 మందిఅమాయక పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపినటువంటి హేయమైన చర్యకి దీటుగా భారత ప్రభుత్వం మిలటరీ ద్వారా ఆపరేషన్ సింధూర్ నిర్వహించడం దేశ ప్రజలందరూ కూడా హర్షిస్తున్నారని ఆమె అన్నారు. ఈ ఆపరేషన్ కేవలం ఉగ్రవాద స్థావరాల మీద మాత్రమే జరిగిందని ఏవిధమైనటువంటి పాకిస్తాన్ సైనిక స్థావరాల మీద గాని పౌరుల మీద గాని జరగలేదని పేర్కొన్నారు యుద్ధం అనేది ఎప్పటికీ మంచిది కాదని యుద్ధం జరిగితే ఆదేశ ఆర్థికవ్యవస్థ, అమాయక ప్రజల ప్రాణనష్టం జరుగుతుందని చరిత్రలో యుద్ధాలు జరిగిన తర్వాత ఆ దేశం కోలుకున్నట్టు ఎక్కడా లేదని ఆమె అన్నారు. ప్రపంచ చరిత్రలో రాజధాని ప్రారంభించిన తర్వాత మళ్లీపున: ప్రారంభించడం ఎక్కడా చూడలేదని ఆ ఘనత మన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రికే ఆ ఘనత దక్కుతుందని ఆమె ఎద్దేవా చేశారు ఈ పున:ప్రారంభంలో కూడా ఐదు కోట్ల ప్రజలు టీవీలకి అతుక్కుపోయి రాజధానికి పోలవారానికి నిధులు ప్రకటిస్తారని ఎదురు చూశారని కానీ ఒక చాక్లెట్ మాత్రమే పవన్ కళ్యాణ్ ఇచ్చి వెళ్లిపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు అప్పులు ఇప్పించడం గొప్పగా చెప్పుకుంటున్నారని ఆ అప్పు మళ్లీ ప్రజలే తీర్చాలని ఆ అప్పుల భారాలని ప్రజల మీదే పడతాయని అలా కాకుండా విభజన హామీల్లో భాగంగా రాజధాని నిర్మాణానికి కేంద్రమే పూర్తి బాధ్యత వహించాలని పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని ఆమె తెలిపారు పోలవరం నిర్వాసితుల సమస్యలని పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో 44000వేల ఎకరాల అమరావతి రాజధాని నిర్మాణం కొరకు తీసుకోవడం అనేది సరైనది కాదు అని ప్రభుత్వం ఎటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి లేదు ఇవన్నీ కూడా ప్రజల మీద భారం పడుతుందని ఆమె అన్నారు విద్యుత్తు చార్జీలు పెంపు పట్ల ప్రభుత్వము రాయితీ విధానాన్ని తీసుకురాటం లేదని చెకి ఒప్పందాన్ని రద్దు చేయడంలో అనాసతితో ఉన్నారని ఆమె దుజమెత్తారు చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తాస్టారాం చేస్తున్నారని నిధులు కొరత వెంటాడుతుందని చెప్తున్నారు గతంలో రాష్ట్రం అప్పులు తెలిసి అలవి కాని హామీలు ఇచ్చిఇప్పుడు ఈరకంగా మాట్లాడడం రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడుకి తగదని ఆమె అన్నారు ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి హామీల్లో భాగంగా ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వటం నిర్మాణానికి 5లక్షలరూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దండకారణ్యంలో ప్రాంతంలో జరుగుతున్నటువంటి కగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలని అమాయక ఆదివాసుల మావోయిస్టుల అణచివేత పేరుతో అక్కడ ఆదివాసుల మీద జరుగుతున్నటువంటి మరణహోమం పట్ల ఆందోళన వెల్లుబుచ్చారు మావోయిస్టు సమస్యని రాజకీయ సమస్యగా గుర్తించి పరిష్కరించాలని ప్రభుత్వం ఆవైపుగా చర్యలు తీసుకుని తక్షణమే ఈ ఆపరేషన్ ఆపివేయాలని ఆమె అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు సహాయ కార్యదర్శి కుంద్రపు రాంబాబు, రేఖ భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు వి కొండలరావు, పి లావణ్య, పి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు

# న్యాయవ్యవస్థపై మరింత విశ్వాసం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సుప్రీంకోర్టు న్యాయమూర్తులుతమ ఆస్తిపాస్తులు వివరాలను ప్రజాక్షేత్రంలో ఉంచడంతో న్యాయవ్యవస్థ ప్రతిష్ఠత మరింత ఇనుమటించిందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగినకార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య మూల స్తంభాలలో ఒకటైన న్యాయవ్యవస్థలో పారదర్శకం గా వ్యవహరించడంతోపాటు వ్యవస్థపై విశ్వాసం పెంచాలన్న సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ఆశయం హర్షణీయమని అన్నారు. న్యాయ వ్యవస్థలో సమూలమైన సంస్కరణలు చేపట్టినప్పుడు మాత్రమే న్యాయ వ్యవస్థ మీద సామాన్యులకు విశ్వాసం కలుగుతుందని అన్నారు. నిబంధనలు,చట్టాల వల్ల ఉల్లంఘన జరిగినప్పుడు న్యాయవ్యవస్థ మౌనంగా ఉండకూడదని ఆ దిశగానే న్యాయస్థానాలు సమాజహితంను దృష్టిలోపెట్టుకుని కక్షిదారులకు సత్వర న్యాయం అందించడానికి కృషిచేస్తున్నాయని అడబాల తెలిపారు.

# ఫ్యాక్టరీలలో ప్రమాదాలపై సిబ్బందికి అవగాహనతో పాటు మాక్‌డ్రిల్ నిర్వహించాలి - ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన డివిజన్ పరిధిలో గల ప్రమాదకర రసాయన కార్మాగారాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ పారిశ్రామిక కోసం స్థానిక అత్యవసర ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ప్రమాదకర రసాయన కర్మాగారాల వివరాలు, ప్రమాదకర రసయనా కర్మాగారాల అత్యవసర ప్రణాళిక, సింసిద్దత, కర్మాగారాలలో ఆన్‌సైట్ అత్యంత మాక్‌డ్రిల్స్, స్థానిక సంక్షోభ సమూహం యొక్క విధులు, వంటివాటిపై ఆర్డీఓ పలు సూచనలు చేయడం జరిగింది. రసాయన ప్రమాద నిర్వహణలో పాల్గొన్న సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, జనాభాకు ఆ ప్రాంతంలో నివారణ చర్యలు వంటివాటిపై అవగాహన కల్పించాలని ఆర్డీఓ సూచించారు. ప్రతీ ఆరు నెలలకు ఒక స్థలంలో రసాయన ప్రమాదం గురించి పూర్తి స్థాయి మాక్‌డ్రిల్ నిర్వహించాలని ఆమె సూచించారు. అలాగే పోలీస్, ఫైర్ సర్వీస్, ఆసుపత్రి హెల్ప్‌లైన్ నెంబర్లు వెంటనే సంప్రదించే విధంగా ఫ్యాక్టరీల నందు కనబడేలా ఏర్పాటు చేయాలని, ఆర్డీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి డి.శ్రీహరి రాజు, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ ఎ.వి.మురళీకృష్ణ, కె.బి.కె., అపర్ణ, ఎ1సామీ ఆగ్రో, రాయల్ ఎక్స్‌పోర్ట్స్, అవంతి ప్రొజన్ ఫుడ్స్, దేవి ఫిషరీష్, నెక్కంటి సీఫుడ్స్,ఫ్యాక్టరీల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

- యువ నాయకులు బండారు సంజీవ్



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు యువ నాయకులు బండారు సంజీవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ర్యాలీ గ్రామంలో స్థానిక యువత ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ర్యాలి గ్రామానికి చెందిన కూటమి నాయకులు యువ నాయకుడు బండారు సంజీవ్‌ను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం నిర్వహణ లేక చిట్టి అడివిని తలపించేలా ఉండేది. విద్యార్థులకు పాఠశాల విద్యార్థులకు అనుకూలంగా లేకపోవడంతో గ్రామస్తులు క్రీడా ప్రాంగణం దుస్థితిని సంజీవ దృష్టికి తీసుకువెళ్లడంతో సొంత నిధులతో హైస్కూల్ క్రీడా ప్రాంగణన్ని సొంత నిధులుతో అభివృద్ధి చేశారు. చిట్టడవిని తలపించేలా ఉన్న క్రీడామైదానాన్ని అభివృద్ధి చేసి టోర్నమెంట్ నిర్వహించుకునేలా కృషిచేసిన సంజీవ్ సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. మైదానంలో టోర్నీ ఏర్పాటు చేసిన యువతను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మద్దూరి సుబ్బారావు, మెర్ల నాగేశ్వరరావు, బందెల వెంకన్న, పాలింగి రవిచంద్ర, మెర్ల నాగయ్య, బండారు బాబి, రాకేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో మాక్ డ్రిల్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్, భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎస్.యానాంలో పోలీసు, రెవెన్యూ, మెరైన్ మరియు వేదాంత కంపెనీ అధికారులతో మాక్ డ్రిల్ శుక్రవారం జరిగింది. ప్రజల భద్రతపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం సంఘ విద్రోహ చర్యలను అడ్డుకోవడం, శాంతిభద్రతలు కాపాడటం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం ఈ డ్రిల్ యొక్క ప్రధాన లక్ష్యం అని రూరల్ సీఐ ప్రశాంత్ అన్నారు. అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు, అనుమానాస్పద వస్తువులు కనిపించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, సైరన్ మోగినప్పుడు ఎలా స్పందించాలి అనే విషయాలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు, ఇతర శాఖల సమన్వయంతో చేపట్టే చర్యలను వివరించారు. ప్రజలు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు. ఈ మాక్ డ్రిల్‌లో ఎస్ఐ ఉప్పలగుప్తం, రెవెన్యూ అధికారులు, వేదాంత కంపెనీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ సతీష్‌బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన రంగరాయ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ప్రతిష్టాత్మక రంగరాయ వైద్యాకళాశాల ప్రిన్సిపాల్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డా.విష్ణువర్ధన్ శుక్రవారం ఉదయం రాజ్య సభ సభ్యులు సానా సతీ ష్‌బాబు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.



# 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు బేబీరాణి



రంపచోడవరం, మేజర్ న్యూస్: లేబర్ కోడ్స్ రద్దుకై మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి పిలుపునిచ్చారు. రంపచోడవరం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ హెల్పర్స్ ఉద్యమ శిక్షణ తరగతులు సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి బేబీరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బలం గణనీయంగా తగ్గి ప్రైవేటీకరణ విధానాలను వేగంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక వర్గంపై బానిసత్వాన్ని రుద్దటానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ 2025 ఏప్రిల్ నుండి నోటిఫై చేయాలని ప్రయత్నం జరుగుతుందని, ఈ లేబర్ కోడ్స్‌ని రద్దు చేయాలన్నారు. కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న చట్టాలన్నీ బ్రిటీష్ కాలంలోనేకార్మిక వర్గం పోరాడి సాధించుకుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ విధానాల వలన ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, అతి తక్కువ వేతనాలతో పని చేయడం, పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మికవర్గం నేటికీ ఇబ్బందులు పడుతుందని ఆమె అన్నారు. ఇప్పుడున్న కార్మిక హక్కులకు రక్షణ లేకుండా చేసి దోపిడిని తీవ్రతరం చెయ్యటానికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని, 1957 ఐఎల్ సిఫార్సు ప్రకారం ప్రస్తుతం కనీస వేతనం రూ.26,000 కార్మికులకు ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్ లు ఏర్పాడి సుమారు 50 సంవత్సరాలు పూర్తయిన నేటికీ కూడా అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించలేదని, మన పోరాటాల ఫలితంగా 2022 లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని ఇచ్చిన తీర్పు ఈనాటికి అమలు కాలేదని, గుజరాత్ హైకోర్టు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు జరగలేదన్నారు. 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలై నెలలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ప్రకటించినా రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేయటం లేదని మండిపడ్డారు. మినీ వర్కర్ల జీవో ఇవ్వలేదని, అన్ని ఆఫర్ కలిపి ఒక యాప్ చేస్తామని కొత్తగా తెచ్చిన బాలసంజీవిని యాపులు వలన అంగన్వాడీలు అధిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో కార్మిక కోర్టుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా మే 24 జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో అంగనవాడీ వర్కర్లు, హెల్పర్స్ తో పాటు కార్మిక వర్గమంతా ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నిర్మల, అంగన్వాడీ జిల్లా కోశాధికారి కె.రామలక్ష్మి పాల్గొన్నారు.

# 11 కెవి కరెంటు లైన్‌ను ఇళ్లు మధ్య నుండి తొలగించాలని జగ్గంపేట

## జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్‌ను కోరిన కాండ్రేగుల గ్రామ ప్రజలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్** : జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో స్థానిక వినాయక నగర్ లో ఇళ్ళ మధ్య నుంచి 11 కెవి కరెంటు లైన్ తొలగించే విధంగా కృషి చేయాలని జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారిని కోరిన కాండ్రేగుల గ్రామ ప్రజలు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా కాలనీలో ఈ లెవెన్ ఈ 11 కెవి కరెంట్ లైన్ చాలా క్రింద నుండి వేశారు అని, చేతికి అందేవిధంగా ఉండటం వల్ల జనం ఇబ్బంది పడుతున్నారు అని, 11 కెవి కరెంటు లైన్ వల్ల చాలా ప్రమాదాలు మా ఊర్లో జరుగుతున్నాయని,సంవత్సరం క్రితం ఇరిపాక గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ డ్రైవర్ ఈ రోడ్డున వచ్చి 11కెవి వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని, ఇల్లు కట్టడానికి వచ్చిన తాపీ మేస్త్రి కి కరెంట్ షాక్ కొట్టిందని తెలియజేశారు. తుమ్మలపల్లి రమేష్ గారు వెంటనే స్పందించి ఎలక్ట్రికల్ డిఈతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించడం జరిగింది, సాధ్యమైనంత త్వరగా ఈ 11 కెవి కరెంట్ లైన్ ను ఇళ్ల మధ్య నుంచి కాకుండా వేరే ప్రదేశం నుంచి పంపే విధంగా కృషి చేయాలని కోరారు, వీలైనంత త్వరగా సమస్య పరిష్కరానికి కృషి చేస్తాం అని, అలాగే ఈ సమస్యను కూటమి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, కాకినాడ ఎంపీ తంగిళ్ళ ఉదయ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి సమస్య త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తుమ్మలపల్లి రమేష్ తెలియజేశారు.

# పీసా గ్రామసభ తీర్మానాలు లేకుండా అభివృద్ధి పనులా?



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామసభ తీర్మానాలు లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నారని, గిరిజన ప్రాంతంలో పీసా చట్టాన్ని, ఉపాధి హామీ చట్టాన్ని వివిధ శాఖలు ఉల్లంఘిస్తున్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు ఆరోపించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బందిపై చట్టపరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. అల్లూరి జిల్లాలో పాడేరు, చింతూరు, రంపచోడవరం డివిజన్ లు పరిధిలోని అన్ని మండలాల్లో ఉన్న గిరిజన గ్రామాల్లో పీసా గ్రామసభ తీర్మానాలు లేకుండా ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని, అలాగే పీసా గ్రామసభ తీర్మానాలు లేకుండా అభివృద్ధి పనులు వివిధ శాఖల వారు చేపట్టారని, ఈ విధానం అవినీతికి సహకరించడమే అవుతుందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో పీసా చట్టం అమలులో ఉందని, అభివృద్ధి పని ఏదీ జరగాలన్నా పీసా గ్రామసభ తీర్మానం ఉండాలని, అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా జరిగే పనులకు గ్రామసభ ఆమోదం ఉండాలని, పని కావాల్సిన వారు డిమాండ్ ముందుగా ఇవ్వాలని, అనంతరం మస్తారు చీటు ఇస్తారని, అందులో పని పేరు, పని గుర్తింపు సంఖ్య, పని ప్రదేశం, రైతు పేరు, ఏ తేది నుండి ఏ తేది వరకు పని చెయ్యాలి, మస్తారు ఐడీ, గ్రూప్ సభ్యుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే పని ప్రదేశంలో టెంట్, ప్రథమ చికిత్స బాక్స్, మంచి నీటి సదుపాయం, చిన్న పిల్లలు ఉంటే ఆయాలు ఉండాలని, ఇలాంటి సదుపాయాలు ఏమి పని ప్రదేశంలో ఉండటం లేదని, మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం ఉల్లంఘించబడుతుందని, అయితే మండల స్థాయి అధికారులు, సిబ్బంది కలసి చట్టాలను ఉల్లాంఘిస్తున్నారని ఆరోపించారు. అలాగే గృహ నిర్మాణ శాఖ పీసా గ్రామసభ తీర్మానాలు లేకుండా గృహాలు మంజూరు చేయడం, బిల్లులు చెల్లింపులు చేయడం ఇవ్వన్నీ సక్రమంగా చేయడం లేదన్నారు. పీసా గ్రామసభ తీర్మానాలు లేకుండా అనర్హులకు గృహాలు మంజూరు చేస్తూ, కమిషన్‌లు కోసం బిల్లులు చెల్లింపులు చేయడం చట్ట విరుద్దమన్నారు. గిరిజన ప్రాంతాల్లో పీసా చట్టాన్ని, ఉపాధి హామీ చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు, సిబ్బందిపై చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# కూలిన వాడపల్లి వెంకన్న అన్నదాన తాత్కాలిక వసతి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక అన్నప్రసాద వసతి శుక్రవారం కుప్పకూలింది. ఈదురు గాలులతో కూడిన అకాల వర్షంతో అన్నదాన తాత్కాలిక వసతి కూలిపోవడం విస్మయానికి గురిచేసింది. వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్య అన్నదాన పథకం జరుగుతుంది.

అయితే ప్రస్తుతం అన్నప్రసాద శాశ్వత భవనం నిర్మాణంలో ఉండడంతో అధికారులు పార్కింగ్ స్థలంలో తాత్కాలికంగా అన్నప్రసాదం వసతి షెడ్డు ఏర్పాటు చేశారు. ఈదురు గాలులు వర్షాలకు తాత్కాలిక షెడ్డు కూలిపోవడంతో భక్తులకు ఇబ్బంది లేకుండా అన్నదాన ప్రసాదం వితరణకు ఏర్పాటు చేయవలసి ఉంది. శనివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి ఆలయానికి వస్తుంటారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక షెడ్ ఏర్పాటు చేసేందుకు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కనుమూరి ఇంట పెళ్లి సందడి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : ఆత్రేయపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు ఇంట పెళ్లి సందడి నెలకొంది. కుమార్తె వివాహానికి వైఎస్ఆర్సిపి కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, అమలాపురం కిమ్స్ అధినేత చైతన్య రాజు, రామచంద్రపురం నియోజకవర్గం కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్, మాజీ ఎంపీ చింతా అనురాధ, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు కప్పల శ్రీధర్, నియోజకవర్గంలోని వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.

# మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యం లో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి,శంకరశాస్త్రి,ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని),రాయవిజయ్‌కుమార్,సిబ్బందివెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్య సేవారంగాలలో ఆదిత్య ఆదర్శం - డాక్టర్ రవి




కాకినాడ,మేజర్‌న్యూస్ : విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చి విద్యార్థి విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలబెట్టడమే కాక సేవారంగములోను తమ ఉదారతను చాటుకున్న ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, రాజ్యలక్ష్మి దంపతులు అందరికీ ఆదర్శప్రాయులని చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.రవికుమార్ అన్నారు. ఆదిత్య శేషారెడ్డి వివాహ దినోత్సవ సందర్భంగా చేయూత సంస్థ సభ్యులతో కలిసి శనివారం వారిని అభినందించారు. అనంతరం డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఆదిత్య శేషారెడ్డి కుటుంబం మొత్తం సామాజిక సేవారంగాలలో నిత్యము సేవలందిస్తూ ఎంతోమందికి జీవనోపాధి కల్పించడమే కాక కొత్త జీవితాలను అందిస్తున్నారని కొనియాడారు. తమ సంస్థకు గౌరవ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకై వస్తున్న రోగుల బంధువులకు గత 15వందల రోజులుగా ఉచితంగా భోజన సదుపాయాన్ని కల్పించడానికి మా సంస్థకు అమ్మ పాత్ర పోషిస్తూ అభినవ డొక్కా సీతమ్మగా పేరుందిన రాజ్యలక్ష్మి స్వీయ పర్యవేక్షణలో అన్నదాన కార్యక్రమం జరుగుతోందని డాక్టర్ రవి వివరించారు. ప్లాస్మా రోగులకు సకాలంలో రక్తాన్ని అందించడానికి ఆదిత్య రెడ్డి నిర్వహిస్తున్న స్వచ్ఛంద రక్తదాన శిబిరాల ద్వారా అనేకమంది రోగులు లబ్ధి పొంది కొత్త జీవితాలను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. విద్యాసంస్థలు విద్యను అభ్యసించి ఉన్న స్థానాలకు చేరుకున్న విద్యార్థిని విద్యార్థులను తమ విద్యాసంస్థలకు ఆహ్వానించి నేటి విద్యార్థులకు వారి నుండి స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలుఇప్పించడంలో ఆదిత్య రెడ్డి తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ విద్యాసంస్థల ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహము లేదు.

ఆదిత్య విద్యా విధానాన్ని దేశ విదేశాలలో ప్రచారం చేస్తూ ఉత్తమ విద్యను అందించే విశ్వవిద్యాసంస్థగా తీర్చిదిద్దడంలో ఆదిత్య రెడ్డి కుమారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచడం గొప్ప విషయమని డాక్టర్ రవి కుమార్ కొనియాడారు. విద్యతోపాటు సేవ కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని దానిద్వారా క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని పొందేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందన్న ప్రధాన ఆశయంతో ఆదిత్య రెడ్డి ఇరువురి కోడళ్ళు ఈరంగం వైపు పయనిస్తూ విద్యార్థులను కూడా పయనింపచేస్తూ సమాజానికి కొత్తనిర్వచనాన్ని అందించారనిఆయన అభినందించారు. ఎంతప్రగతి సాధించినప్ప టికీ నిగర్విగా ఉండటంలో ఆదిత్య రెడ్డితోపాటు కుటుంబసభ్యులు వాటికి ప్రాధాన్యత కల్పించడం నేటి తరానికి ఆదర్శప్రాయంగా ప్రస్తావించవచ్చని రవికుమార్ అన్నారు. కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవాసంస్థ కార్యదర్శి అలీమ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పాటించండి క్షేమంగా ఇంటికి చేరండి



**- రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్**

**ఆలమూరు,మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాల నివారణకు భద్రత నియమావళి తప్పనిసరిగా పాటించాలని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ పేర్కొన్నారు. ఆలమూరు మండలం జొన్నాడ జాతీయ రహదారి, కాకినాడ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుపై ఆలమూరు ఎస్సై ఎం అశోక్ తో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురు ద్విచక్ర వాహనదారులను, ఒక ట్రాక్టర్ డ్రైవరు, మరొక లారీ డ్రైవర్ల పై కేసులు నమోదు చేసినట్లు సీఐ విద్యాసాగర్ వెల్లడించారు. బస్సులో వెళ్లే ప్రయాణికులు బాణాసంచా, మద్యం బాటిల్స్ వంటివి తీసుకుని వెళ్లరాదని సూచించారు. అలాగే వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనదారులకు రూ.15 వేలు అపరాధ రుసుము విధించారు. అలాగే రోడ్డుపై వెళ్లే వాహనదారులకు రోడ్డు భద్రత నియమావళిపై అవగాహన కల్పించారు.రోడ్డు మధ్యలో వాహనాలను ఆపి ప్రయాణికులను ఎక్కించడం, దింపడం వంటివి చేయరాదని, ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో గంటలకొద్ది వాహనాలనుఆపరాదని,ఆటోలపైపరిమితికిమించి ప్రయాణికులను తరలించరాదని తెలిపారు. ముఖ్యంగా అతివేగంతో వాహనాలను నడపరాదని సూచించారు.అలాగే ప్రతివాహనానికి సంబంధించిన పత్రాలు వాహనంతోనే ఉంచుకోవాలని అన్నారు.ఈ తనిఖీల్లో హైవే పోలీస్ పెట్రోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మారామ్ ఎల్ఎంఎఫ్ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అసోసియేషన్ ఆఫ్ అల్లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కాకినాడ పద్మారామ్ ఎల్ ఎం ఎఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ వీరభద్రరావు అధ్యక్షతన స్థానిక రామారావు పేట కాకినాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సుమారు 40 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని వైస్ ప్రెసిడెంట్ కాకరపల్లి శ్రీనివాసరావు క్లబ్ ట్రెజరర్ కృష్ణవేణి సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జ్యోత్స్న అధ్యక్షతన సామూహిక సీమంతాల కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 106 జిల్లా గవర్నర్ పెంకే గోవిందరాజులు విశిష్ట అతిథులుగా ఇమీడియట్ పాస్టు డిస్టిక్ గవర్నర్, దక్షిణాది రాష్ట్రాల ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు, డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ వై ఏ కిరణ్ కుమార్, జోన్ చైర్‌పర్సన్ గవర్నర్ ఏరియా రేప్రిసెంట్ సిహెచ్.లక్ష్మీ నాగేంద్ర, జోన్ చైర్‌పర్సన్ ఆర్.బాలా త్రిపుర సుందరి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వీ.బీ.సత్యనారాయణ, క్లబ్ ట్రెజరర్ కృష్ణవేణి, శ్రీదేవి, ఫార్మసిస్టు రాంబాబు, డీఈవో రాజు, పిహెచ్‌సి సిబ్బంది ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. ప్రాథమిక వైద్యాధికారి జ్యోత్స్న మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు అందరూ కూడా మంచి ఆహార నియమాలు పాటిస్తూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలి, ముఖ్యంగా ఆకు కూరలు, పప్పు దినుసులు, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

ఎస్ఎంసి ట్రెజరర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అందరికీ సామూహిక సీమంతాలు కార్యక్రమం ఏర్పాటు చేసిన పద్మారావు అందరినీ అభినందించారు. జెడ్‌సి బాలా త్రిపురసుందరి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటూ గర్భిణీ స్త్రీలు మంచి ఆహారం తీసుకుంటూ, ఆరోగ్యకరమైన పిల్లల్ని ప్రసవించాలన్నారు.

# వైభవంగా అన్నవరప్పాడు వెంకన్న కల్యాణ మహోత్సవాలు

**- జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్ శారదా ప్రసన్నా దేవి దంపతులచే స్వామివారి కళ్యాణం**



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు జాతీయ రహదారి ప్రక్కన వేంచేసియున్న అలిమేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణమహోత్సవాలు మే 8వ తేదీ గురువారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి. మే 8వ తేదీ గురువారం రాత్రి స్వామి అమ్మవార్లకు అన్నవరప్పాడు గ్రామానికి చెందిన పొప్పుప్పు కృష్ణమూర్తి వెంకటలక్ష్మి దంపతులు ముత్యాల తలంబ్రాలు అందజేసి కళ్యాణ మహోత్సవం జరిపించారు. గత కొన్ని ఏళ్ల గా స్వామివారి కల్యాణానికి ముత్యాల తలంబ్రాలను అందజేస్తూ తొలిరోజు కళ్యాణ ఉత్సవ ఏర్పాట్లను అన్నవరప్పాడు గ్రామానికి చెందిన పొప్పుప్పు వారి కుటుంబ సభ్యులు ఏడాదికి ఒకరు చొప్పున స్వామివారి ఉత్సవాలలో పాల్గొంటున్నారు ఉత్సవాలు రెండో రోజైన మే 9 వ తేదీ శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్ శ్రీమతి శారదా ప్రసన్న దేవి దంపతులు చే స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆరిమిల్లి శ్రీనివాస్ శ్రీమతి శారద ప్రసన్న దేవి దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈరోజు ఆకస్మాత్తుగా కురిసిన వర్షానికి భారీ ఈదురుగాలులకు ఆలయ ప్రాంగణంలో వేసిన చలువ పందిర్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి అయితే ఆలయ సిబ్బంది వాటికి తగిన మరమ్మత్తులు చేయించి భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది చక్కటి ఏర్పాటు చేశారు. ఉత్సవాలు జరిగే అన్ని రోజులు కోలాటం భరతనాట్య ప్రదర్శనల వంటి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాలు జరిగే ఐదు రోజులు ప్రసాద వితరణ మంచినీటి సౌకర్యంతో పాటు ఉచిత అన్న ప్రసాద వితరణ భక్తులు సహకారంతో నిర్విరామంగా చేస్తున్నారు.

# పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మేరుగు రాజారావు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మేరుగు రాజారావు గెలుపొందారు. శుక్రవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ న్యాయవాది పిట్ల రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా గౌతు రాజా ఎన్నికయ్యారు. ఇప్పటికే బార్ అసోసియేషన్ పాలక మండలిలో ఉపాధ్యక్షులుగా ముమ్మిడి రామకృష్ణ, జాయింట్ శక్రటరీగా ముమ్మిడి శ్రీనివాస్, స్పోర్ట్స్ సెక్రటరీగా ఎంవీవీఎన్ సత్యనారాయణ, లైబ్రరీ సెక్రటరీగా జీఎస్ భాస్కరాచార్యులు, లేడీ రిప్రజంటేటివ్‌గా.. ఎం. సత్యవాణీశ్రీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సరిదే నాగేశ్వరరావు, సీహెచ్ ప్రేమ్ జీ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రావుల రమేష్, జీపీవీ సత్యనారాయణ, మహిళా సభ్యురాలిగా అల్లాడ గీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోశాధికారి పదవులకు శుక్రవారం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది బత్తిన లక్ష్మణ దొర, రావుల రమణారావు, కొత్త సురేష్ వ్యవహరించారు.

# అకాల వర్షంతో అన్నదాత అగచాట్లు

## - రబీ రైతాంగం ఇక్కట్లు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండు వేసవిలో కురుస్తున్న అకాల వర్షాలకు అన్నదాతలు అగచాట్లు పడుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్ళముందే వర్షపు నీటిలో తడిచి ముద్దవుతుంటే ఏమి చేయాలో తెలియని దిక్కు తోచని స్థితిలో అన్నదాతలు అగచాట్లు పడుతున్నారు. శుక్రవారం ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షంతో మండల పరిధిలోని ఆత్రేయపురం, ఉచ్చిలి, లొల్ల, వాడపల్లి, మెర్లపాలెం, ర్యాలి, నార్కెడిమిల్లి, అంకంపాలెం తదితర గ్రామాలకు చెందిన రబీ రైతాంగం కళ్ళల్లోనే ఉన్న ధాన్యం రాశులు, ధాన్యం బస్తాలు కళ్ళముందే తడిసి ముద్దడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఈ ఏడాది దిగుబడి అధికంగా వచ్చినప్పటికి టార్గెట్లు పేరుతో వ్యవసాయ అధికారులు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం తమ కొంప ముంచిందని రబీ రైతాంగం వాపోతున్నారు. మండలంలోని 17 గ్రామాల్లో పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రాగ ప్రభుత్వం 5,000 మెట్రిక్ మాత్రమే ధాన్యం కొనుగోలుకు లక్ష్యాలను నిర్దేశించింది. దీంతో రైతుల నుంచి పెద్ద ఎత్తున నిరసన రావడంతో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సకాలంలో స్పందించి రబీ రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందిని వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ మంత్రులు అచ్చెంనాయుడు, నాదెండ్ల మనోహర్‌ల దృష్టికి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంతో జిల్లాలోలక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దింతో వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేశారు. ఈ తరుణంలో శుక్రవారం కురిసిన వర్షంతో కళాల్లోనే ధాన్యం తడిసి ముద్దయింది. రైతుల నుండి తడిసిన ధాన్యాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని మండల రైతాంగం కోరుతున్నారు.

# పిఠాపురంలో పోలీసుల విస్తృత తనిఖీలు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణంలో పోలీసులు శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై వి.మణికుమార్ తనసిబ్బందితో కలిసి పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. వసతి గృహ సముదాయాలు (లాడ్జిలు),పలు వాహనాలను తనిఖీ చేసి అనుమానితులను ప్రశ్నించారు.

# ఆదిత్య యూనివర్శిటీ వర్శిటీలో మహిళా వార్డెన్ అనుమానాస్పద మృతి





**గండేపల్లి, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీలో వార్డెన్ నాగ మల్లి అనుమా నాస్పద మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. శంక వరం మండలం మెరకసోమవారం గ్రామానికి చెందిన నాగమల్లి ఏడాదిగా ఆదిత్య యూనివర్శిటీలో హాస్టల్ వార్డెన్ గా పని చేస్తున్నారు. గురువారం అర్ధ రాత్రి హాస్టల్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని యూనివర్శిటీ యాజమాన్యం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అప్పటికే నాగమల్లి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకునేంత పిరికిరాలు కాదని, తమ కుమార్తెను హత్య చేసి తీసుకొచ్చారని, ఆమె మృతిపై అనుమానాలు మృతిరాలు తల్లి దేవమ్మ ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని భద్రపరిచిన మార్చరీలో మీడియాను పోలీసులు అనుమతించకపోడంతో అనుమానాలకు దారితీస్తుంది.

# సానా సతీష్‌బాబు క్యాంపు కార్యాలయం వద్ద ప్రజాదర్బార్





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేడు శుక్రవారం నాల్గవ ప్రజాదర్బార్‌ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించారు.

దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, తమ సమస్యలపై నేరుగా విన్నవిం చుకొనే ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఆత్మీయంగా,ఉపయోగ కరంగా నిలిచిందని,శుక్రవారం 22వినతులు స్వీకరించి వాటిలో అప్పటికప్పుడు ఐదింటిని పరిష్కరించామని క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, పెంకే శ్రీనివాస బాబా,నులుకుర్తి వేంకటేశ్వరరావు, తలాటం హరీష్, చింతపల్లి అర్జున్, న్యూటన్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ బ్యూటిఫుల్ హ్యాండ్ రైటింగ్ పుస్తకావిష్కరణ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం లోనిర్వహిస్తున్న తాత్విక బాల వికాస్ వేసవి శిక్షణ తరగతులలో జిల్లాలో సీసీఆర్టీ ప్రసాద్‌గా, కాలిగ్రఫీ ప్రసాద్‌గా పేరుగాంచిన కెవిఎస్ఎస్ ప్రసాద్ చే స్వ దస్తూరితో వ్రాయబడిన "ప్రసాద్ బ్యూటిఫుల్ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ ప్రాక్టీస్ పుస్తకాన్ని పీఠాధిపతి ఉమర్ ఆలీషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాస్టారు చేస్తున్న సేవలు గురించి మరియు ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ లో గడించిన ఖ్యాతి గురించి పీఠాధిపతి మాట్లాడారు. అదేవిధంగా తాత్విక బాలవికాస నందు చిన్నారులకు పలు అంశాలపై విజ్ఞానాన్ని కలిగిస్తూ తన సేవలను అందిస్తున్నారని తెలియజేశారు . ప్రసాద్ మాస్టారు వద్ద హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ నేర్చుకుని విద్యావంతులుగా అభివృద్ధి చెందాలని విద్యార్థులను కోరారు. ప్రసాద్ మాస్టారు మాట్లాడుతూ... 9 గీతలు ప్రాక్టీస్ చేస్తే అక్షరాలు ఏర్పడతాయని, తరువాత కలిపే విధానం తెలుసుకుంటే పదాలు ఏర్పడతాయని, తద్వారా పదాలు వాక్యాలుగా మారతాయని తెలిపారు. భారత దేశవ్యాప్తంగా తన హ్యాండ్ రైటింగ్ ఉందని, ఆ అవకాశం సీసీఆర్టీ కల్పించిందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ఎవరైనా హ్యాండ్ రైటింగ్ ని మార్చుకోగలమని, ఈ ప్రాక్టీస్ వల్ల బ్యూటిఫుల్ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ రాయగలుగుతారన్నారు.

"ఈ పుస్తక" ఆవిష్కరణ కార్యక్రమాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో వివి వి సత్యనారాయణ , ఎన్టీవీ వర్మ , తటవర్తి సుబ్బారావు, ఎం. సత్యనారాయణ, మల్లి, జనార్ధన్, మ్యాజిక్ రమణ మూర్తి,నాగేశ్వరావు,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రావణబ్రహ్మ వాహనంపై శ్రీ స్వామి, అమ్మవారి గ్రామోత్సవం





**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరంప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న అన్నవరం శ్రీవీర వెంకట సత్య నారాయణస్వామివారి వార్షికబ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు సుగంధ భరిత పరిమళాలు వెదజల్లే పుష్పాలతో రంగురంగుల విద్యుత్ కాంతులతో అలంకరించిన రావణబ్రహ్మ వాహనంపై శ్రీ స్వామి, అమ్మవార్లను కొండ పైభాగం నుండి మనకు తోడుకొని వచ్చి సర్వాంగ సుందరంగా అలంకరించిన మండపంపై ఆసీనులను చేసి గ్రామ పురవీధులలో వేద పండితులు, అర్చకులు, వ్రత పురోహితులు నడుమ మంగళ వాయిద్యాలతో భాజా భజంత్రీలతో కార్యనిర్వహణాధికారి ఈర్ల సుబ్బారావు, వంశపారంపర్య ధర్మకర్త ఐ.వి.రోహిత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా శాస్త్రీయ పద్ధతిలో సంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, వివిధ రకాల వేషాలతో శ్రీ స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, వ్రత పురోహితులు, అర్చకులు, దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు, చైర్మన్ ఐ.వి.రోహిత్, ఏఈఓ కొండలరావు, పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెరవలి మండల వ్యాప్తంగా ఈదురు గాలులకు భారీ వర్షానికి నేలకూలిన చెట్లు

**– వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**– ఏఈ ఎం డేవిడ్ నిచ్చల్**





**పెరవలి, మేజర్ న్యూస్ :**పెరవలి మండల వ్యాప్తంగా మే 9 వ తేదీ శుక్రవారం ఈదురు గాలులు భారీ వర్షానికి పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. నిడదవోలు నరసాపురం రహదారి పై తీపర్రు వద్ద విద్యుత్ ట్రాన్స్ఫారం రోడ్డుకు అడ్డంగా పడటంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. అయితే ఆ సమయానికి విద్యుత్తు సరఫరా లేకపోవడంతో భారీ ప్రాణ నష్టం తప్పిందని స్థానికులు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. అన్నవరప్పాడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద జరుగుతున్న ఉత్సవాలు సందర్భంగా ఆలయ ఆవరణలో వేసిన తాత్కా లిక పందిర్లు ఈదురు గాలులులకు భారీ వర్షానికి నేలకూలాయి. వెంటనే ఆలయ సిబ్బంది వాటిని సరి చేయించి ఉత్సవాలకు ఆటంకం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు ఈదురు గాలుల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయాలు చెట్లు ఉన్నచోట ప్రమాదాలు జరుగుతున్నాయని వీటి పట్ల ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పెరవలి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం డేవిడ్ నిచ్చల్ అన్నారు. మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు ప్రజలు తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు అన్నారు. తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదని విద్యుత్ లైన్‌కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు అన్నారు. విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడిచేతులతో ముట్టుకోరాదు. బయటపెట్టిన లైట్లునీటితో తడవకుండా చూసుకోవాలి. కరెంటుకు సంబంధించిన వస్తువులు తడిచేతులతో ముట్టుకోరాదు. చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి. ఉతికినబట్టలు ఇనుప తీగలపై వేయకూడదు. గాలి, దుమారం ,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను. ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను. వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్‌ల యొక్క స్విచ్‌లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది.

కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడ కూడదు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి గ్రామాలలో విద్యుత్ సేవలందించే జేఎల్ఎం, ఏఎల్ఎం, లైన్మెన్‌లకు కానీ మండల స్థాయిలో తన దృష్టికి తీసుకురావాలి అన్నారు.

## పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి పేషెంట్ షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** పెదపళ్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్ విభాగం వద్ద వెయిటింగ్ షెడ్డును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ ప్రారంభించారు. ఓ ఎన్ జీ సి నిధుల నుంచి 10 లక్షల రూపాయలు మరియు మండల పరిషత్ నిధుల నుంచి 2 లక్షల రూపాయలతో ఈ షెడ్డు నిర్మాణం చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ షెడ్డు నిర్మాణం వల్ల అవుట్ పేషంట్ వారికి ఇబ్బందులు తొలగనున్నాయని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఇసుకను తరలించాలి



**అమలాపురం మేజర్ న్యూస్ :** నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా స్టాక్ యార్డ్‌లకు ఇసుకను తరలించాలని కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు కమిటీ అధ్యక్షులు ఆర్. మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల రుతుపవన సమయంలో భవన నిర్మాణానికి అవసరమైన ఇసుక నిల్వలను స్టాక్ యాడ్‌లలో ఉంచాలని సూచించారు. పట్టా భూములలో ఇసుక తవ్వకాలు నిర్వహించేందుకు పర్యావరణ అనుమతులు ఐదు చోట్ల రావడం జరిగిందని, వెంటనే ఇసుక త్రవ్వకాలు భూయజమానుల ద్వారా కానీ టెండర్ల ద్వారా కానీ నిర్వహించి స్టాక్ యార్డులకు తరలించేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. అమలాపురం జొన్నాడ, గోపాలపురం స్టాక్‌యార్డ్‌ల వద్ద, వాహనాల పార్కింగ్ ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. స్టాక్ యార్డ్‌ల వద్ద వాహనాలు రాకపోకలకు అనువుగా సుస్థిరమైన మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. పొడగట్లపల్లి రీచ్లో ఇసుకను కాకినాడ జిల్లా భవన నిర్మాణ అవసరాలకు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా రవాణా అధికారి జిల్లాలో 20 మెట్రిక్ టన్నులు లోడుకి మించి తిరుగుతున్న వాహనాలపై కేసులు బనాయించాలని ఆదేశించారు. జిల్లా ఆర్ అండ్ బి ఇంజనీర్లు జిల్లాలో ఉన్న బలహీనమైన బ్రిడ్జిలు స్థితి గతులపై నివేదికలు రూపకల్పన చేసి ఆయా బ్రిడ్జిల వద్ద పరిమితికి మించి వాహనాలు రాకపోకలు సాగించకుండా నిషేధిత చర్యలు చేపట్టాలన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలపై నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పీ.శ్రీకర్, డి.అఖిల, కే మాధవి, గనులు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు ఎల్.వంశీధర్ రెడ్డి, ఆర్టీవో డి.శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ బి.రాము, రియాల్టీ ఇన్స్పెక్టర్ టి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు భూములు ఇచ్చేవారు స్వచ్ఛందంగా ముందుకు రండి

**– పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆంజనేయులు**





**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టులోఇల్లు భూములు కోల్పోయిన వారికి మండలంలో భూములు ఇచ్చే రైతులు స్వచ్ఛంగా ముందుకు రావాలని పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆంజనేయులు కోరారు. శుక్రవారం రాజవొమ్మంగి తహసిల్దర్ కార్యాలయం వద్ద మండలానికి చెందిన రైతులతో స్థానిక ఎమ్మార్వో సత్యనారా యణ అధ్వర్యంలో సమావే శం ఏర్పాటు చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇల్లు భూములు కోల్పోయిన రైతులకు భూములు సేకరిస్తున్నామని ప్రభుత్వం నిర్ణయించిన దరకు భూములు ఇచ్చే రైతులు వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అల్లు సత్యనారాయణ, జడ్పిటిసి వడుగుల జ్యోతి, ఆర్ఐ చెల్లయ్యమ్మ, కొంగరు మురళీకృష్ణ, నల్ల సత్యనారాయణ, సిహెచ్ శివ,ఆగూరి సుబ్బలక్ష్మి, సత్యవతి, నిర్మలాదేవి, శివరామచంద్ర రాజు, సింగిరెడ్డి రామకృష్ణ, ముప్పన కేశవ్, గనజాల తతతాతారావు, కనిగిరి వీరబాబు, వంతు బాలకృష్ణ, వజ్రపు అప్పారావు, రవి కుమార్, కుశ రాజు, మండలానికి చెందిన రైతులు ఉన్నారు.

## 13న యుటిఎఫ్ ఆధ్వర్యంలో డి.ఎస్.సి. అవగాహన సదస్సు




**– హాజరుకానున్న పోటీ పరీక్షల శిక్షణా నిపుణులు, పూర్వ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఈనెల 13 వ తేదీ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డి.ఎస్.సి. అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ నాయకత్వం తెలిపారు. శుక్రవారం ఉదయం కాకినాడ యుటిఎఫ్‌లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రవి చక్రవర్తి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ లు మీడియాతో మాట్లాడారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ ఆశయాలుగా కలిగిన యుటిఎఫ్ ఉపాధ్యాయుల శ్రేయస్సు, ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ కోసం కృషి చేస్తూ సామాజిక సేవా, సహాయ కార్యక్రమాల్యూ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా డి.ఎస్.సి. కొరకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈనెల 13వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3గం.నుండి కాకినాడ సూర్యకళా మందిరంలో అవగాహన క్లాసులు ఏర్పాటు చేసామన్నారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షల శిక్షణా నిపుణులు, పూర్వ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు మరియు ఆయన బృందం హాజరై వివిధ అంశాలను బోధిస్తారని తెలిపారు. అదేవిధంగా సదస్సుకి హాజరైన వారికి లక్ష్మణరావు సౌజన్యంతో రూపొందించిన "విద్యా మనో విజ్ఞాన శాస్త్రం" స్టడీ మెటీరియల్ ఉచితంగా అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా మెటీరియల్ బుక్ ఆవిష్కరించారు. వివరములకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు టి.రామలక్ష్మి (995956 2666), కె.పెద్దిరాజు (9652677889)లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.రవి చక్రవర్తి, జి.ప్రభాకరవర్మ లతో పాటు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవివి నగేష్, నాయకులు కె.ఈశ్వరరావు, కాంట్రాక్టు లెక్చరర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## మే 20న రైల్వేలో పని నిలుపుదల చేయాలి

**– కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రైల్వే రంగంలో మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కాకినాడ రైల్వే డిపార్ట్మెంట్ ఎస్ఎస్ఈ రవి కృష్ణకు రైల్వే కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నర్సింహులు, సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కోకన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ లు సమ్మె నోటీసులు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో రైల్వే రంగా కీలక రంగమని అటువంటి రంగంలో సమ్మె పాటించాలని అధికారులను కోరారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, డైలీ వేజ్ పేరుతో పర్మినెంట్ ఉద్యోగాలు నియమించవలసిన స్థానంలో వీరితో పని చేయించి అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. వెంటనే కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ డైలీ వేజ్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. కార్మికుల హక్కుల కోసం ఎనిమిది గంటల పనిదినాల కోసం ప్రపంచంలోనే మొట్టమొదట పోరాటం ప్రారంభించిన రంగం రైల్వే రంగమని అటువంటి గొప్ప చరిత్ర కలిగినటువంటి రైల్వేను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం చాలా దారుణం అన్నారు. కార్మిక చట్టాలను మార్పు చేసి కార్మికులను బానిసలుగా చేస్తున్నారని 4 లేబర్ కోడ్స్‌ను తక్షణమే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, రైల్వే రంగంలో కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు పరచాలని కోరారు. ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా స్వచ్ఛందంగా వచ్చి సమ్మె ప్రదర్శనలో పాల్గొనాలని అన్నారు.